بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ　نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ　وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 23.11.2018 (Telugu)**

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప బద్రి అనుచరుల సంఘటనల విశ్వాస భరిత ప్రస్థావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 23.11.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్ (ఇంగ్లాండ్)లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేటి నుండి బద్రి అనుచరుల ప్రస్తావన మరల మొదలు పెట్టుచున్నాను. మొదటగా ప్రస్తావించబడే అనుచరుని పేరు హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్. బదర్ యుద్ధముతో పాటు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాల్గొన్న యుద్ధములన్నిటిలో వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వెన్నంటే వుండిరి. బైఅతె రిజ్వాన్‌లో అందరికంటే మొదట ఎవరు బైఅత్ చేసినారనే విషయములో భేదాభిప్రాయాలున్నవి. కాని వాఖదీ దృష్టిలో హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ అందరి కంటే ముందు బైఅత్ చేసిరి. బైఅతె రిజ్వాన్‌లో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో బైఅత్ తీసుకోవడం మొదలు పెట్టగానే నా బైఅత్ తీసుకోండని హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ తన చెయ్యిని ముందుకు సాపిరి. ఏ విషయము కొరకు బైఅత్ చేస్తున్నావని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించగా విజయము లేదా అమరత్వము కొరకు అని హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ సమాధానమిచ్చిరి. అప్పుడు హజ్రత్ సనాన్ బిన్ అబి సనాన్ ఏ విషయముల కొరకు బైఅత్ చేసినాడో అదే విషయముల కొరకు మేము కూడ బైఅత్ చేస్తామని ఇతర అనుచరులు అనడం మొదలు పెట్టిరి. ప్రస్థానము చేసిన పెద్ద అనుచరులలో హజ్రత్ సనాన్ పరిగణించబడేవారు. తులైహా బిన్ ఖువైలద్ ప్రవక్తృత్వ ప్రకటన చేసినప్పుడు బనూ మాలిక్ కొరకు పర్యవేక్షకులుగా వున్న హజ్రత్ సనాన్ ఒక ఉత్తరము వ్రాసి అందరి కంటే మొదట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సమాచారమందించిరి.

రెండవ అనుచరులు హజ్రత్ ఉమర్ బానిస అయిన హజ్రత్ మహ్‌జ గారు. బదర్ యుద్ధములో అందరికంటే మొదట అమరులైరి. వారు ఆరంభములో ప్రస్థానము చేసినవారిలో ఒకరు. హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యబ్ కథనము ప్రకారము హజ్రత్ మహ్‌జ అమరులైనప్పుడు వారీ పదాలు ఉచ్చరించుచుండిరి. ఇన్నా మహ్‌జఉన్ వఇలా రబ్బీ అర్‌జఉ అనగా నా పేరు మహ్‌జ నేను నా పోషకుడైన అల్లాహ్ తఆలా వద్దకు వెళ్ళుచున్నాను.

ఆమిర్ బిన్ ముఖ్లద్ అని మరో అనుచరులుండిరి. బదర్ యుద్ధములో, ఉహద్ యుద్ధములో పాల్గొని, అందులోనే అమరులైరి.

హజ్రత్ హాతిబ్ బిన్ అమర్ బిన్ అబ్దె షంస్ అని మరో అనుచులుండిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారె అర్ఖమ్‌నకు మారక ముందే హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ ప్రచారముతో ఇస్లాం స్వీకరించిరి. ఎబిసీనియా పుణ్యభూమి వైపు రెండు పర్యాయములు వలస వెళ్ళిరి. మరో కథనము ప్రకారము ప్రథమ ప్రస్థానము సందర్భమున అందరి కంటే ముందు వలస వెళ్ళిన వ్యక్తి హజ్రత్ హాతిబ్ బిన్ అమర్ బిన్ అబ్దె షంస్. బదర్ యుద్ధములో తమ సోదరుడు హజ్రత్ సలీద్ బిన్ అమర్‌తో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి, ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి. హజ్రత్ సౌదహ్ వివాహము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ హాతిబ్ చేయించిరి. బైఅతె రజ్వాన్‌లో కూడ వీరు పాల్గొనిరి. మరో అనుచరులు హజ్రత్ అబూ హుజైమ బిన్ ఔస్. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో వారు మృతి చెందిరి.

మరో అనుచరులు హజ్రత్ తమీమ్ మౌలా ఖరాష్ గారు బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

మరో అనుచరులు హజ్రత్ మున్జిర్ బిన్ ఖుదామ బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి.

మరో అనుచరులు హజ్రత్ హారిస్ బిన్ హాతిబ్ యుండిరి. హజ్రత్ హారిస్ బిన్ హాతిబ్ మరియు హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి బదర్ యుద్ధము కొరకు వెళ్ళు చుండిరి. కాని రౌహా ప్రదేశములో హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్‌ను మదీనాకు పాలకునిగా చేసి, హజ్రత్ హారిస్ బిన్ హాతిబ్‌ను బనూ అమర్ బిన్ ఔఫ్‌నకు నాయకునిగా చేసి మదీనా తిరిగి పంపిచిరి. కాని

వీరిద్దరిని బదర్‌లో పాల్గొన్నవారిగా పరిగణించి యుద్ధ సామాగ్రిలో భాగము కూడ పంచిరి. హ|జత్ హారిస్ బిన్ హాతిబ్ బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధములతో పాటు బైఅతె రిజ్వాన్‌లో కూడ అంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను సత్కారము పొందిరి. ఖైబర్ యుద్ధములో ఒక యూదుడు కోట పైనుండి బాణము విసరగా అది హ|జత్ హారిస్ బిన్ హాతిబ్ తలకు తగిలినందున వారు అమరులైరి.

హ|జత్ స'లబ బిన్ జైద్ ఒక అనుచరులుండిరి. వారు అన్సార్‌లోని బనూ ఖజ్‌రజ్ తెగకు చెందినవారు. బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఎంతో ధైర్యశాలి, వీరులు.

మరో అనుచరులు హ|జత్ అఖ్బ బిన్ వహబ్ ఒక అనుచరులుండిరి. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాలటు అన్ని యుద్ధములలో అంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. యూదుల ఒక బృందము అంహ|జత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అగుటకు మదీనా వచ్చెను. వారు సల్లం వారికి ఇస్లాం సందేశము అందించగా వారు నిర్మొహమాటంగా నిరాకరించిరి. ఈ నిర్మొహమాట నిరాకరణ వలన వారిని నిందించిన వారిలో హ|జత్ అఖ్బ బిన్ వహబ్ కూడ వుండిరి.

మరో అనుచరులు హ|జత్ హబీబ్ బిన్ అస్వద్ యుండిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

మరో అనుచరులు హ|జత్ హసీమా అన్సారి యుండిరి. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారు హ|జత్ ముఆవియ బిన్ అబి సుఫ్యాన్ కాలములో మృతి చెందిరి.

మరో అనుచరులు రాఫి బిన్ హారిస్ యుండిరి. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారు హ|జత్ ఉస్మాన్ ఖిలాఫత్ కాలములో మృతి చెందిరి.

రఖీల బిన్ స'లబ అన్సారి బ|ద్రి అనుచరులుండిరి. వీరి పేరు కూడ వివిధ రకాలుగా తెలుపుతారు. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. సఫ్ఫైన్ యుద్ధములో వీరు హ|జత్ అలీ పక్షాన యుండిరి.

హ|జత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ రియాబ్ అను మరో అనుచరులుండిరి. మక్కాలో అందరికంటే ముందు ఇస్లాం స్వీకరించిన ఆరుగురు అన్సారీలలో ఒకరిగా వీరిని పరిగణిస్తారు. హ|జత్ జాబిర్ అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులు కూడ ఉల్లేఖించిరి. మొదటి బైఅత్ ఉఖ్బాలో అన్సార్‌లోని మొట్ట మొదట ఇస్లాం స్వీకరించినది వీరే.

హ|జత్ సాబిత్ బిన్ అ|క్రమ్ బిన్ స'లబ ఒక అనుచరులుండిరి. వారు బదర్ యుద్ధముతో పాటు అన్ని యుద్ధములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మౌతా యుద్ధములో హ|జత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ అమరులైన తర్వాత ఇస్లామీ పతాకము హ|జత్ సాబిత్ బిన్ అ|క్రమ్ పట్టుకొని, ఇట్లనిరి. ఓ ముస్లిములారా! తమలోని ఒకరిని తమ నాయకునిగా ఎన్నుకోండి. మేము మిమ్ములను నియమించుకుంటున్నామని |ప్రజలనిరి. నేనిలా చేయలేనని వారనిరి. అప్పుడు |ప్రజలు హ|జత్ ఖాలిద్ బిన్ వలీద్‌ను తన నాయకునిగా నియమించుకొనిరి. చరి|త |ప్రకారము మౌతా యుద్ధము సందర్భమున శ|త్రువుల సైన్యమును ముస్లిములు చూచినప్పుడు వారి యుద్ధ సామా|గిని చూచి ఈ సైన్యమును ఎవరు ఎదురించలేరని వారు భావించిరి. శ|త్రువు సైన్యమును చూసి నా కళ్లు బైర్లు కమ్మాయని హ|జత్ అబూహురైరహ్ రజియల్లాహు తఆలా అన్‌హు అనిరి. అప్పుడు ఓ అబూహురైరహ్! నీవు ఏదో పెద్ద సైన్యమును చూసినట్లున్నావని హ|జత్ సాబిత్ బిన్ అ|క్రమ్ అనిరి. అవునని నేను బదులిచ్చితిని. నీవు మాతో బదర్‌లో పాల్గొనలేదా? అక్కడ కూడ మాకు ఆధిక్యత వలన విజయము లభించక అల్లాహ్ తఆలా శుభము తో విజయము వరించెను. ఇక్కడ కూడ అదే సంభవించునని వారనిరి.

హ|జత్ అబూబకర్ ఖిలాఫత్‌లో హ|జత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి వీరు బహిష్కృతుల వైపు బయలు దేరిరి. బదాఖ |ప్రాంతములో వున్న వారి వద్దకు వీరు చేరినప్పుడు వారు హ|జత్ ఉకాశ బిన్ ముహ్‌సిన్, హ|జత్ సాబిత్ బిన్ అ|క్రమ్‌ను శ|త్రువు గురించి సచామారము తీసుకొని రావాలని వారు పంపిరి. వారిద్దరు అశ్వములపై స్వారి అయిరి. వారిద్దరు తులైహా, అతని సోదరుడైన సల్మాకు తారసపడిరి. వీరిద్దరు సోదరులు కూడ అనుచరుల వలె ముందస్తు సమాచారము కొరకు సైన్యము కంటే ముందు వచ్చిరి. హ|జత్ ఉకాశకు తులైహా తారసపడగా హ|జత్ సాబిత్‌నకు సల్మా తారస పడెను. వారిద్దరు ఈ ఇద్దరు అనుచరులను హత మార్చిరి.

హజ్రత్ సల్మా బిన్ సలామా అని మరో బద్రి అనుచరులుండిరి. మదీనాలో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆరంభములో విశ్వసించినవారిలో వీరొకరు. బైఅత్ అఖ్బా ప్రథమ, ద్వితీయలో వారు పాల్గొనిరి. బదర్‌తో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొను అనుగ్రహము వారికి లభించినది. హజ్రత్ ఉమర్ రజి. వీరిని తమ ఖిలాఫత్ హయాంలో యమామాకు పాలకునిగా నియమించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సల్మా బిన్ సలామా మరియు హజ్రత్ అబూసబ్రహ్ బిన్ అబీ హరమ్ మధ్య సోదర భావము ఏర్పాటు చేసిరి. వారు బాల్యములో ఒక యూద విద్వాంసునితో మక్కాలో ఒక ప్రవక్త అవతరించే విషయము విని వుండిరి. ఆంహుజూర్ సల్లం అవతరించినప్పుడు వారికి తెలియగా వారు విశ్వసించిరి. హజ్రత్ ఉస్మాన్ కాలములో కుట్రలు తలెత్తినప్పుడు వారు ఒంటరితనమును అలవర్చుకొనిరి. వారు మదీనాలో 74 సం॥ వయసులో మృతి చెందిరి.

హజ్రత్ జబర్ బిన్ అతీఖ్ అను మరో బద్రి అనుచరులుండిరి. బదర్ యుద్ధముతో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించేంత వరకు మదీనాలోనే నివాసముండిరి. జబర్ బిన్ అతీఖ్ మరియు ఖబ్బాబ్ బిన్ అరత్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదరులుగా చేసిరి. వారు 61 హిజ్రి సం॥లో యజీద్ బిన్ ముఆవియ కాలములో 71 సం॥ల వయసులో మృతి చెందిరి.

మరో అనుచరులు హజ్రత్ సాబిత్ బిన్ స'లబ వుండిరి. వారు 70 అనుచరులతో కలిసి ద్వితీయ ఉఖ్బా (సానియా)లో పాల్గొనిరి. బదర్, ఉహద్, ఖందక్, హుదైబియా, ఖైబర్, మక్కా విజయము, తాయిఫ్ యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. తాయిఫ్ యుద్ధములో వారు అమరులైరి.

హజ్రత్ సుహైల్ బిన్ వహబ్ అని మరో అనుచరులుండిరి. ఆరంభ కాలములో ఇస్లాం స్వీకరించిరి. ఇస్లాం స్వీకరించిన తర్వాత ఎబిసీనియా వైపు వలస వెళ్ళిపోయిరి. ఇస్లాం గురించి బహిరంగ ప్రచారము మొదలైనప్పుడు వారు తిరిగి మక్కా వచ్చేసిరి. అనంతరం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత మదీనా చేరిరి. వీరు బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. మదీనాలో వీరు మృతి చెందిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి.

హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ అని మరో అనుచులుండిరి. వారు తమ సోదరుడు హజ్రత్ ఉబైదహ్ హసీబ్‌తో కలిసి బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హజ్రత్ తుఫైల్ బిన్ హారిస్ మరియు హజ్రత్ మున్జిర్ బిన్ ముహమ్మద్‌ను సోదరులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిరి. వీరు 70 సం॥ల వయసులో 32 హిజ్రి సం॥లో మృతి చెందిరి.

మరో అనుచరులు హజ్రత్ అబూ సులైద్ అసీరహ్ బిన్ అమర్ యుండిరి. బదర్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెన్నంటే వుండిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గాడిదల మాంసము తినకూడదని ఆదేశించినప్పుడు దేగులలో గాడిదల మాంసము ఉడుకుచుండెను, అయినను మేము దేగులను బోర్లపోసితిమని వారి కుమారులు అబ్దుల్లాహ్ ఉల్లేఖించిరి.

హజ్రత్ స'లబ బిన్ హాతిబ్ ఒక అన్సారి అనుచరులుండిరి. బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో వీరు పాల్గొనిరి. వీరి గురించి ఒక కథనమిట్లు వచ్చును. అల్లాహ్ తఆలా నాకు ధనము ప్రసాదించాలని ఓ రసూలుల్లాహ్ ప్రార్థన చేయగలరని వారు వేడుకొనిరి. కాని వారు దాటవేసిరి. అయినను వారు మూడవసారి ఇదే కోరుకున్నచో ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ప్రార్థన చేసిరి. ఈ ప్రార్థన శుభము వలన వారెంత ధనవంతులైనారనగా ఒక లోయ మేకలతో నిండిపోయెను. కనుక వారు అసర్, జుమా నమాజ్‌కు కూడ రాలేకపోయేవారు. ఒకసారి ఆంహుజూర్ సల్లం జకాత్ (విధి దానము) వసూలు చేయుటకు కొంత మందిని వారి వద్దకు పంపించిరి. కాని వారు దాటవేసిరి. అప్పుడు జకాత్ చెల్లించని వారి గురించి పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు అవతరించెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా క్షమించిన బద్రి అనుచరుని గురించి ఈ సంఘటన కాదని నాకు సందేహము కలిగెను. ఒకే రకమైన నామములు గల ఇద్దరు అనుచరులని అల్లామా ఇబ్నె హజర్ అస్ఖలాని (రహ్మ) పరిశోధనతో నిరూపించిరి. ఈ సంఘటన స'లబ బిన్ అబీ హాతిబ్‌ది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ విషయమును చాలా స్పష్టంగా వివరించిన అల్లామా ఇబ్నె హజర్ అస్ఖలానికి అల్లాహ్ సత్ఫలితమివ్వుగాక! ఈ

బద్రి అనుచరునిపై మోపబడుచున్న నింద నుండి వారిని నిర్దోషులుగా నిరూపించిరి.

మరో అనుచరులు హజ్రత్ సాద్ బిన్ ఉస్మాన్ బిన్ ఖిల్దహ్ అన్సారి యుండిరి. బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వెనుకడుగు వేసినవారిలో ఒకరు. తర్వాత అల్లాహ్ తఆలా వారందరిని క్షమించినట్లు పవిత్ర ఖుర్ఆన్‌లో తెలిపెను. 80 సం॥ల వయసులో వారు మృతి చెందిరి.

హజ్రత్ ఆమిర్ బిన్ ఉమయ్యహ్ నామము గల మరో అనుచరులుండిరి. బదర్‌లో పాల్గొనిరి. ఉహద్‌లో అమరులైరి. హజ్రత్ హషామ్ బిన్ ఆమిర్ ఇట్లు ఉల్లేఖించిరి. ఉహద్‌లో అమరులైన వారిని సమాధి చేయుట గురించి ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వేడుకోగా సమాధి పెద్దగా చేసి ఇద్దరిని లేదా ముగ్గురిని ఒకే సమాధిలో దింపండి, పవిత్ర ఖుర్ఆన్ ఎక్కువ తెలిసిన వారిని మొదట దింపండని వారు ఆదేశించిరి. హజ్రత్ ఆమిర్ బిన్ ఉమయ్యహ్ ఇద్దరి కంటే ముందే సమాధిలో దింపబడిరి.

హజ్రత్ అమర్ బిన్ అబీ సరహ్ అక అనుచరులుండిరి. 30 హిజ్రి సం॥లో మదీనా మునవ్వరహ్‌లో హజ్రత్ ఉస్మాన్ కాలములో వారు మృతి చెందిరి. బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో కూడ ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

మరొక అనుచరులు అస్మ బిన్ హుసేన్ వుండిరి. బదర్‌లో పాల్గొనిరి.

మరొక అనుచరులు హజ్రత్ ఖలీఫా బిన్ అది వుండిరి. బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. బదర్ యుద్ధము కంటే ముందు ఇస్లాంలో చేరిరి. ఉహద్ యుద్ధము తర్వాత వీరి గురించి ఎలాంటి సమాచారము అందుబాటులో లేదు. హజ్రత్ అలీ ఖిలాఫత్‌లో సంభవించిన యుద్ధములన్నిటిలో వారితో పాటు పాల్గొనిరి.

మరొక అనుచరులు హజ్రత్ మఆజ్ బిన్ మఘ్జాన్ వుండిరి. బిరె మవూన సంఘటనలో వీరు అమరులైరి. బదర్, ఉహద్ యుద్ధములో వీరు పాల్గొనిరి. వీరితో పాటు వీరి సోదరుడు ఆయిజ్ బిన్ మాజ్ కూడ బదర్ యుద్ధములో పాల్గొనిరి.

సాద్ బిన్ జైదుల్ అష్అరి నామము గల మరో అనుచరులుండిరి. బదర్ యుద్ధములో పాల్గొనిరి. బైఅత్ ఉఖ్బాలో కూడ పాల్గొన్నారని కొందరి అభిప్రాయము. బదర్, ఉహద్, ఖందఖ్ యుద్ధములతో పాటు మిగతా యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొన్నారు. హజ్రత్ సాద్ బిన్ జైద్ ఒక నజ్రాని ఖడ్గము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు కానుకగా ఇచ్చిరి. వారు సల్లం ఆ ఖడ్గమును హజ్రత్ ముహమ్మద్ బిన్ సల్మాకు బహుకరించి, దీనితో అల్లాహ్ మార్గములో యుద్ధము చేయుము, ప్రజలు పరస్పరం విభేదాలకు గురైనప్పుడు దీనిని రాయికేసి కొట్టి, గృహములో ప్రవేశించుము. అనగా ఎలాంటి పీడనము, కుట్రలకు పాల్పడకుమని ఉపదేశించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒకరు మరొకరి తలలు నరుక్కొంటున్న నేటి ముస్లిములు కూడ ఈ విషయములను పాటించేటట్లు అల్లాహ్ తఆలా అనగ్రహించుగాక! తద్వారా శాంతి ఏర్పాటగుగాక! ఈ అనుచరుల స్థాయిని అల్లాహ్ తఆలా పెంచుచుపోవుగాక! పుణ్యములు, త్యాగములు చేయువారిగా, విధేయత, వినమ్రత ప్రకారము తమ జీవితములను గడుపువారిగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.....................................................................

.....................................................................

.....................................................................